

# శ్రీ సోమనాథ క్షేత్రంలో

## (హైదరాబాదు)

# సోమనాథ దీక్షలు

## సౌరాష్ట్రే సోమనాథంచ ఆంధ్రే ద్వితీయ సోమనాథం

భూతల స్వర్గమైన సోమనాథ క్షేత్రములో పవిత్రమయిన కార్తీక మార్గశిర మాసములలో శివదీక్షలు ప్రారంభము. ఈ క్షేత్రము త్రిమూర్తుల, సప్త ఋషీశ్వరుల ఆంశలు కలిగినట్టి మహాపుణ్యతీర్థం. సర్వపాపశాప విమోచనాలకు ఉన్నతమయినది.ఇక్కడి దీక్షలు తీసుకొనుట లోక విదితమే. కనుక కార్తీక మాసము నుండి సన్నాహాలు జరుగుచున్నాయి. నవంబరు 10,11 తేదీల నుండి రుద్రాంశములతో దీక్షలు ప్రారంభమై మార్గశిర మాసము వరకు ఏకాదశ (11 రోజులు), అర్థ మండలం (20 రోజులు), మండల కాలం (40 రోజులు) దీక్షలు తీసుకొనవచ్చును. ఈ దీక్షలలో పాల్గొనదలచిన భక్తులు మొదటి రోజు క్షేత్రంలో రాత్రి నిద్ర చేయడంతోపాటు ఉదయము ఈ కొండ మీద(సోమగిరి) పూర్ణ కేశములు తొలగించుకొని ఎవరికి వీలున్నంత కాలము సంకల్పముతో, గురుదేవుల సన్నిధిలో సంకల్పము తీసుకుని దీక్షలో పాల్గొనవచ్చును. అభీష్ఠములు పొందవచ్చును.

**గమనిక :** ఈ జగత్తులో ఎక్కడ ఏ ఉన్నత ప్రాంతములో దీక్షలు చేస్తున్నవారికి  ఎంత ప్రయోజనాలు కలుగుచున్నవో అలాంటి ప్రయోజనాలు ఉన్నతంగా ఈ పుణ్యక్షేత్రములో కలుగును. మన భక్తి, ఆచరణ శక్తిని బట్టి ఇంకా ఉన్నత ఫలితాలు మహర్షులవారి నుండి మనము స్వీకరించవచ్చును, పొందవచ్చును. ప్రతినిత్యం మనం ఉపయోగించే దుస్తులు కాకుండా పవిత్రమైన తెల్లని వస్త్రములు ఉపయోగించుకొని చాప మీద పూర్ణ వస్త్రములతో నిద్రిస్తూ, సాత్విక ఆహారం తీసుకొనవలెను. ఎల్లప్పుడు దీక్ష పొందిన దైవాన్ని స్మరణలో ఆచరణ క్రియలలో ఉంచుకొనవలెను.

అసత్యము పలుకరాదు. సత్యమార్గంలో ఉండుట శ్రేయస్కరము. దీక్షకు మించిన దేవుడు లేడు. సర్వకాల సర్వావస్థలయందు దీక్ష రోజున గురుదేవులు ప్రసాదించిన అక్షరమాల క్రియలతో అనుక్షణం స్మరిస్తూ ఆచరిస్తు ఉండవలెను.

★ ఈ దీక్ష తీసుకొనుటకు 5 లేక పదిమంది బృందాలుగా వచ్చి నవంబరు 10, 11వ తేదీల నుండి దీక్షలు తీసుకొనవచ్చును.

★ 16 సం॥లు వయస్సు దాటి దృఢశరీరము కలిగినవారు, యూత్‌వింగ్ యువత స్త్రీ, పురుషులు ఈ దీక్షలు తీసుకొనవచ్చును.

★ యూత్ వింగ్ బృందాలలోని విద్యార్థులకు దీక్ష ఖర్చులో 50 శాతం క్షేత్రం సహాయం చేస్తుంది.

ఈ దీక్షలు ఇప్పుడే కాకుండా వీలును బట్టి ఏ నెలలో అయినను దీక్షలు తీసుకొని శివరాత్రి పర్వదినమున లింగోద్భవ సమయములో గురుదేవుల సమక్షములో దీక్షావిరమణలు క్షేత్రములో చేయవచ్చును.


**శ్రీ సోమనాథ క్షేత్రం**

**సోమనాథ ఇంటర్‌నేషనల్ సెంట్రల్ ట్రస్టు**

సాగర్ రోడ్డు, వనస్థలిపురం, హైదరాబాదు-500 070. ఆం.ప్ర., ఇండియా.

ఫోన్ : +91-40-24243809, 24242815 ఫ్యాక్స్ : +91-40-24242814 **email:** srism.11@gmail.com

**website:** www. srisomanatha.org, www.srism.org